# వయోముఖాలు

రచన;
శ్రీ మీసాల సత్యమూర్తి.

'ఎల్లీ! ఒసే ఎల్లీ! ఏటే! నీ బొంద్దు నిదర నువ్వూనూ లేయే! తెల్లారిపాది! ఇక పనిపాట్లు సూసుకోనక్కర్లా! లేసి ఇల్లు సక్కబెట్టుకో! నేను ఊల్లోని రెడ్డిగారింటో సెట్టు నరకడానికి ఒప్పుకున్నా! ఆడికెళ్ళి సందలాడేకిగాని రాను. కాసింత కూడువండి నా కొటకాన పడేత్తే అదే పదివేలు ఏందెహ! తొరగా లెగు! నాకు చాలా టైమయినాది' వీరిగాడి ఆత్రుత.

'ఎల్లి ఒళ్లిరుసుకుంటూ లేచింది! ఏందిరా మావాఁ నువ్వు నీ గోడవానూ! మంచి కలగంటూంటే పాడు చేసినావ్! అప్పుడే తెల్లారిందేటి...అయ్యో నా తెలివి మండ సూరీడు తూరుపు దిక్కున అగ్గిగుండంలా ఎలిగిపోతూంటే తెల్లారలేదంటున్నానేంరా' అంటూనే నాలిక్కరుచుకుంది.

వీరిగాడు అదే పనిగా వెక్కిరింపుగా మాంచి నవ్వొకటి విసిరి 'తొరగా కానియ్యి! నే పోవాలా! వద్దా!'

'ఒలేఁ మావాఁ నువ్వలాగే నుంచుని నన్నుసూత్తుంటే ఐయాల కొత్తగా అగుపడుతున్నావ్ రా!'

'చాల్లేగాని ముందు మొకం కడుక్కున్ని వంట కానియ్యే' అజ్ఞాపించినట్టుందా వీరిగాడిగొంతు.

'ఎందుకురా అట్టా కసురుకుంటావ్' చిలిపిగా నవ్వుతూ అంది ఎల్లి.

ఎలాగైతేనేం అరగంటలో కూడువండేసి మూటగట్టి మొగుడికిచ్చింది.

'మావాఁ త్వరగా రావోయ్. సాయంత్రం యాలైతే బెజవాడలోని సైస్కోపుకి పోదాం. పైసాలుకు సింత ఎక్కువతీసుకురా కరుసు చెయ్యాల' వీడ్కోలిచ్చింది ఎల్లి తన మొగిడికి.

వీరిగాడును చూపుమేరకు దాటేవరకు నిరాశతో అలాగే చూస్తూ నిలబడిపోయింది ఎల్లి.

'ఏటే ఎల్లీ! అట్టాసూత్తూ నిలబడిపోయావ్ కొయ్యబొమ్మలా! నీ మొగుణ్ణి ఎవరూ ఎత్తుకు పోరులే' ఎనకింటి ఎంకి ఎల్లి భుజంమీద సెయ్యేసి తట్టింది.

ఎల్లి ఉలిక్కిపడిందా పిలుపుతో.

'ఎంకీ! వచ్చి ఎంత సేపయిందే!'

'హూ! అమ్మగార్కి యిప్పుడుగాని మత్తువదల్లేదన్న మాట.'

'ఏమిటే నువ్వంటున్నది?'

'ఏమిటా! నీకు అతిమరపు ఎక్కువ అంటున్నా'

'చాలు చాల్లేవే ఎంకి' ఎల్లి కొట్టబోయింది ఎంకిని. ఎంకి తప్పించుకుని నవ్వసాగింది.

'ఏమిటే నవ్వుతున్నావ్?'

'ఏమిటా! కొంచెం నీరవిక ఎలాగుందో అద్దంలో చూస్కో'

'అమ్మ దొంగా ఆదాసంగతి' సిగుతో ఎల్లి రవికని సర్దుకొంది.

'ఎందుకు నవ్వుతున్నావో యిప్పటికైనా తెలిసిందా! ఎంత మొగుడైనా అంత ఏమరుపాటుగా నూడకూడదు' ఎంకి అంది.

'చాలు చాల్లేవే!' ఎల్లి తలవంచుకుంది.

ఏమయిందో ఏమో ఎల్లి బయటికెళ్ళి వాంతిచేసుకో సాగింది.

చూసింది ఎంకి. గాబరాపడింది ఎంకి! తర్వాత తెలుసుకుంది ఎల్లికి కడుపొచ్చిందని, ఈ సంగతి చెప్పగానే ఎల్లి ఎంతో సంబరపడిపోయింది తను తల్లి కాబోతున్నానని తెలిసి. ఆమెతోపాటు ఎంకికూడా ఆ సంతోషాన్ని పంచుకుంది.

భర్తకి సంగతి చెప్పి తన మనస్సులో ఉన్న కోరికలన్నీ ఏ ఒక్కటీ దాచకుండా చెప్పేయాలనుకుంది.

♦ ♦ ♦ ♦

వీరిగాడు రెడ్డిగారింటోని ఆవరణలో ప్రవేశించాడు

'ఏరోయ్ వీరిగా! బాగున్నావా! ఆ! అన్నట్టు మీ ఆవిడ బావుందట్రా' రెడ్డిగారడిగారు అధికారయుక్తంగా.

'ఏదో మీలాంటి బాబుగార్ల దయవల్ల మా మొగుడు పెళ్ళాం యిద్దరం కులాసే బాబుగారూ!' వీరిగాడి వినయ విధేయతలతో కూడిన జవాబు.

'నాకళ్ళముందు పెరిగిందిరా మీయావిడ. ఎప్పుడైతే నువ్వు చేసుకున్నావో అప్పట్నుంచి చూడలేదు, పిచ్చి పిల్ల. చాలామంచిది. మొత్తానికి అదృష్టవంతుడివిరా! అగ్గిలాంటిపిల్లని చేసుకున్నావ్, అలా నించున్నావేంఁ కూర్చో'

'ఏదో మీదయ బాబూ ఇలా బ్రతుకుతున్నామ్'

'అన్నట్టు నువ్వు నీ భార్యతో కలిసి వేరే కాపరం పెట్టావట'

'అవును బాబూ! గేచ్చారం బాగులేక అలా వేరే కాపురం పెట్టాల్సి వచ్చినాది'

'అయితే యిప్పుడెక్కడుంటున్నావ్ రా?'

'సత్యం బాబుగోరి పొలాని కానుకున్న కాలవగట్టునే నేనూ, నా పెళ్ళాం కాపరముంటున్నాం బాబూ! ఆడ మాయిల్లు, నర్సిగాడియిల్లు రెండిళ్ళేఉన్నాయి. అయినా వాడికి మేము చాలాదూరంలోనే ఉన్నాం బాబూ!'

జవాబింటూనే రెడ్డిగారు సంతోషంతో పొంగి పోయాడెందుకనో రహస్యంగా.

'ఏరా ఎప్పుడైనా కోకో కోలా త్రాగావట్రా!'

'అంటే ఏంది బాబయ్యా!'

'ఒరేయ్ సుబ్బాయ్! రత్నంగాడి కొట్లో ఓ కోకో కోలా పట్రా! అంటూనే ఏదో సైగ చేసాడు.

సైగనర్థం చేసుకున్న సుబ్బిగాడు ఏమీ తెలీనట్టు గబగబా వెళ్ళిపోయాడు.

అమాయకుడైన వీరిగాడు అటూ యిటూ దిక్కులు చూసుకుంటూ ఉండి పోయాడు.

కొన్ని క్షణాలతర్వాత సుబ్బిగాడు రెండు గ్లాసుల నిండా కోకో కోలా తెచ్చాడు.

'రెడ్డిగారొకటి పుచ్చుకుంటూ వీరిగాడి కింకో గ్లాసు అందించారు.'

'వీరిగాడు పట్టరాని సంతోషంతో త్రాగుతూనే మత్తుగా స్పృహతప్పి ఒక ప్రక్కకి ఒరిగిపోయాడు. వీరిగాడిచేతిలోని గ్లాసుక్రింద పడి రెండు ముక్క లయింది.'

'భేష్! యిప్పుడ్రా నా నమ్మినబంటు వనిపించు కున్నావ్! వీడికి పదిగంటల తర్వాతగాని స్పృహరాదు' ఇంతకుముందు నే చెప్పిన సంగతేం చేసావ్' రెడ్డిగారి ప్రశ్న.

'భీముగాణ్ణి, కేదారిగాణ్ణి ఆల్లిద్దర్నీ పంపానండి' సుబ్బిగాడి జవాబు.

'కరెక్టుగా వీరిగా డింటికీ పంపావ్ గా! వెళ్లిన పని క్షణాల్లో జరిగిపోవాలి. ఎవరికి తెలియ నివ్వకూడదు! వీరిగాడింటెనక ఎంకిని కూడ కల్సుకోమని చెప్పావ్ గా'

'ఆ! తమరు సెప్పినయన్నీ పొల్లుపోకుండా సెప్పే సాను బాబూ! తమరిదే ఆలశ్యం?'

'నాదెంతరా! క్షణంపట్టదు! వెళ్ళి నాగదంతా శుభ్రంచేసి పడక వేసి రెండువిస్కీ సీసాలు, బీరు అక్కడ పెట్టు. పడకంతా మల్లెపూలు జల్లి మరీవెళ్ళు.' మీసం మీద చెయ్యేసి రోషంగా,' గర్వం ధీమగా నులిపాడు రెడ్డిగారు.

సుబ్బిగాడు వెళ్ళిపోయాడు.

వీరిడిగాంకా మత్తులోనే పడి ఉన్నాడు, ఆడికిం కామత్తు వదలడాన్కి ఓ గంటమాత్రమే వ్యవధి ఉంది,

రెడ్డిగారు పంపినవాళ్లు రాలేదేమా యని ఎదురు చూస్తూనే ఉన్నారు.

ఎలాగైతేనేం రెడ్డిగారి అనుయాయులు భీముగాడు. కేదారిగాడు వీరి గాడిభార్యన నోరు చేతులు కట్టేసి తెచ్చి రెడ్డిగారి గదిలో వదిలేసి వెళ్లి పోయాడు.

రెడ్డిగారు చేతినిండా మల్లెపూలు పట్టుకుని, విస్కీ త్రాగుతూ ఎల్లికి కట్టిఉన్న కట్లు విప్పేసాడు.

'ఏయేఁ ఎల్లీ బాగున్నావా! నేను ఉన్న యీ ఊళ్ళో పుట్టిన ఏ ఆడదైనా ఈ కామిరెడ్డిగార్ని చవిచూడందే వెళ్ళరు, అలాంటివాణ్ణి నన్ను కాదని ఆ వీరిగాడ్ని చేసుకున్నావ్! ఎల్లీ! ఇప్పటికైనా మించి పోయింది లేదు! నన్ను చేసుకో! అందమైన నీ అందాన్ని, నీలోని మధువుని, మత్తుని, హాయిగా నన్ను గ్రోలనీ! నా సకల సంపత్తు నీదే! నీవేది కోరినా నీ కోరిక తీర్చడానికి తయా రుగా ఉన్నాను. నా సర్వం నీదే! రా! రా!'

'బాబుగారూ!పచ్చని నా కాపురంలో చిచ్చుపెట్ట కండీ! మీ కాళ్లు పట్టుకుంటాను. మీరు నాతండ్రివాటి వారు! ఏమిటీ మాటలు! నన్ను వదలండి! వదలండి!'

'అయ్! ఎవడే నీకు తండ్రి! నీకు నాకు కాని వరుసలు కూడానా! నిన్ను నేను చచ్చినా వదల్ను! వదల్ను!

'ఛీ! ఛీ! దొంగెధవా! నా భర్తను కాదని నిన్ను చేసి కుంటానా! అమాయకుడైన నాభర్తనేం చేసావ్! చెప్పరా!

'ఆహా! అంత వచ్చిందా కథ!చచ్చినా నిన్నువదల్నే!' బలవంతంగా ఎల్లి చెయ్యిపుచ్చుకుని లాగసాగాడు.

'పాపిష్టి వెధవా! వదులు! వదులు!' ఎల్లి కేకలు.

వీరిగాడి మత్తుదిగిపోయింది. మెల్లిగా కోలుకుంటు న్నాడు స్పృహనించి. ఎల్లి కేకలు విన్నాడు. ఠక్కున లేచాడు. చీకటి పడింది. సందలాడికి యింటి కెళ్తానని మాటిచ్చాడు పెళ్ళానికి.

రెడ్డిగారి గది దగ్గిర కెళ్ళాడు. బరువైన టేకు తలు పులు వేసి ఉన్నాయ్. ఎల్లి కేకలు యింకా బిగ్గరగా విని పిస్తోంది. బలంగా గొడ్డలితో గొం[illegible]న్ని పగలగొట్టి తలుపుల్ని బలంగా పడగొట్టాడు. తలుపులక్రింద చితికి ఓ ఆడది చనిపోయి ఉంది. ఆ సమయంలోదాన్ని లెక్క పెట్టలేదు. పెల్లుబుకినకోపంతో రెడ్డిగార్ని వది[illegible]ము కున్న ఎల్లిని చూసాడు.

ఎల్లి మామని చూసి 'మావాఁ! చూసావట్రా!' దీనంగా ఎల్లి అరవటం రెడ్డిగారి తల......జరిగిపోయింది

ఎల్లి, వీరిగాడు కలిసి టేకుతలుపుల క్రింద సున్న శవాన్నీ చూసారు. ఆశ్చర్యంతో క్షణంసేపు వారి నోట మాటరాలేదు.

'ఎంకి! ఆశ్చర్యం! బాఁవాఁ! ఎల్లి కెవ్వున కేక వేసి వీరిగాడ్ని హత్తుకుంది.'

ఎంకిచేతిలో రూపాయినోట్ల కట్టలు! ఒక రహస్య ఉత్తరం!......

తన భార్య, తాను ఆ ఊళ్లోని పోలీసు స్టేషన్ కెళ్ళారు! వీరిగాడు, ఎల్లి జరిగిందంతా చెప్పారు. ఇన్స్పెక్టర్ పోలీసులు వచ్చి అంతా సోదాచేసారు.' భూగర్భంలో దొంగనోట్ల తయారీ!'

రెడ్డిగారు ఎల్లి శీలాన్ని హరించి, వీరిగాడికి కాకుండా చెయ్యాలనుకున్న ఆత్మద్రోహమే తన్ను చంపింది. ఇన్స్పెక్టర్ శవాన్ని పూడ్చేయించడానికి ఇన్స్పెక్టర్ అప్పటికప్పుడే ఏర్పాట్లు చేసాడు. రెడ్డిగారింట్లోని దొంగనోట్ల అచ్చు యంత్రాన్ని ఇంటిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

వీరిగాడ్ని పోలీసు ఇన్స్పెక్టర్ ఎంతో అభినందించాడు.

కాని వీరిగాడు ఎల్లి భార్యాభర్తలిద్దరూ ఎంకి శవాన్ని చూచి ఏడ్చారు.

'దొంగముండ! డబ్బుకోసం ఆశపడి నీసెళ్ళాన్ని ఆ రెడ్డిగాడికి ముండా! దానికాశాస్తి జరగాల్సిందే! అన్నాడు ఇన్స్పెక్టర్ ఎంకిచేతిలోని ఉత్తరాని' చదివి!...

'ఏమని వ్రాసుంది బాబూ! అందులో' వీరిగాడిప్రశ్న.

చదువుతాను వినండి. ఎంకికి కామిరెడ్డి వ్రాయునది. నేను నామనుషుల్ని యిద్దర్ని పంపుతున్నాను. నీకుడబ్బు, గుర్తుగా యీ ఉత్తరం పంపుతున్నాను. ఎల్లిని నాదగ్గరకు గుట్టుగా చేర్చే బాధ్యత నీది, కావలిస్తే ఇంకాస్త డబ్బు పట్టుకెళ్ళడానికి రావచ్చు. వీరిగాడు ఇక్కడ స్పృహ తప్పిపడి ఉన్నాడు. వాడికి ఆ మత్తు త్రాగినలగాయతు పది గంటలదాకా ఉంటుది. అంతా క్షణాల్లో జరిగిపోవాలి'

ఇట్లు
కామిరెడ్డి

'పాపిష్టి ముండా! ఎంత పనిచేసింది! చావల్సిందే! అందుకే అనుభవించింది!' ఎక్కిచ్చినా ఆపుకుంటూఅంది. ఎల్లి. ఎల్లిని ఓదారుస్తూ ఎల్లి అగ్గిలాంటిది. అన్నారు.

'ఇంకెప్పుడు నిన్ను ఒంటరిగా వదలిపోను. పద!మళ్ళా మన పెద్దల యింటికి వెళ్లిపోదాం. మా అమ్మా, నాన్న చెప్పినా వేరే కాపురం పెట్టాను. ఇంకెప్పుడూ పెద్దల మాట పెడా చెవిని పెట్టకూడదు' వీరిగాడు బయల్దేరాడు యింటికి ఎల్లితో.


# క థా ం జ లి

[స్థాపితము 19౬8]

| | | |
|---|---|---|
| విడి ప్రతి | ... | 25 పై. |
| సంవత్సర చందా | ... | రూ 5-00 |

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్స్‌లోనూ దొరకును.


♦

జెమినీవారి

"కలెక్టర్ జానకి" చిత్రంలో

శ్రీ జగ్గయ్య, శ్రీమతి జమున

♦

